క్లుప్తంగా

తొమ్మిది మందికి జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు మంగళవారం సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గత ఆదివారం, సోమవారంలో నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వాహనదారులను మంగళవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి ఒక్కొక్కరికీ రూ.2 వేల చొప్పున జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు.

మదర్ థెరిసాకు నివాళి



మదర్‌థెరిసాకు నివాళులర్పిస్తున్న యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం సభ్యులు

సంగారెడ్డి అర్బన్: మదర్‌థెరిసా వర్ధంతిని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలో మంగళవారం యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం మదర్‌థెరిసా విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫోరం అధ్యక్షుడు రూబెన్‌రెడ్డి మాట్లాడుతూ మదర్ థెరిసా మనదేశానికి వచ్చి ఎంతోసేవ చేసిందని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మధు, కార్యదర్శి సునీల్ జైకుమార్, కోశాధికారి అబ్రహం, సభ్యులు ప్రభాకర్, మహిపాల్ పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన



రైతులతో మాట్లాడుతున్న స్నేహలత

జహీరాబాద్: మండలంలోని దిడిగి గ్రామ శివారులో డీడీఎస్–కేవీకేలో మంగళవారం సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాస్త్రవేత్త స్నేహలత చిరుధాన్యాల పంటలో వచ్చే పురుగులు, తెగుళ్ల వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. భూసార నిపుణుడు స్వామి భూసార పరీక్షలు చేయించుకునే విధానం, పంటలకు ఏయే రకాల పోషకాలు అవసరం ఉంటాయనే పలు అంశాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త శైలజ చిరుధాన్యాల్లో ఎలాంటి పోషకాలు ఉంటాయి, వాటి ఆహారాన్ని ఎన్ని రకాలుగా తయారు చేసుకోవచ్చనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీకాంత్, శ్రీధర్, జగన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీని అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని ఊట్ల గ్రామానికి చెందిన చాకలి వీరయ్య అనారోగ్యంతో బాధపడుతూ అస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా రూ.2.50లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ ఆంజనేయులు, నాయకులు నరేందర్, మహేష్ పాల్గొన్నారు.

'ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం'



డ్రా తీస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి

సంగారెడ్డి టౌన్: ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితమని జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి అన్నారు. సంగారెడ్డి డిపో మేనేజర్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్త బస్టాండ్ ఆవరణలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆగస్టు 30, 31వ తేదీలలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన మహిళా ప్రయాణికులతో లక్కీ డ్రా ద్వారా విజేతల ఎంపికను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి జెడ్పీ చైర్పర్సన్ హాజరై డ్రా తీసి విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతి రూ.25,000 బాలమణి రామక్కపేట్, రెండో బహుమతి రూ.15,000 కల్పన సిద్దిపేట్, మూడో బహుమతి రూ.10,000 వసంత విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఉపేందర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశ్రామిక వాడలో పెరిగిన ఓటర్లు

- అదనంగా 28 పోలింగ్ స్టేషన్‌ల ఏర్పాటు
- ఐదేళ్లలో పెరిగిన 66,693 మంది ఓటర్లు
- నియోజకవర్గంలో కొనసాగుతున్న ఓటరు నమోదు ప్రక్రియ
- అక్టోబర్ 4న తుదిజాబితా విడుదల



పటేల్‌గూడలో నిర్వహించిన ఓటరు నమోదు క్యాంపులో అమీన్‌పూర్ తహసీల్దార్ గౌరీ వాత్సల్య, అధికారులు

పటాన్‌చెరు: నియోజకవర్గంలోని పారిశ్రామికవాడలో ఓటరు నమోదు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. పటాన్‌చెరులో ఓటర్ల సంఖ్య బాగా పెరిగింది. పోలింగ్ బూత్‌ల సంఖ్యను సైతం పెంచారు. ఒక్క అమీన్‌పూర్‌లోనే కొత్తగా 17 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తోంది. అక్టోబర్ 1నాటికి 18 ఏళ్లు నిండినవారు ఓటరు నమోదుకు అర్హులు. అంతేకాకుండా పేరు ప్రాంతాల మార్పును సవరించుకునే అవకాశాన్ని అధికారులు కల్పించారు. నియోజకవర్గపరిధిలో 2018 ఎన్నికల సమయంలో 2,73,254 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ఐదేళ్ల తర్వాత 66,693 మంది పెరిగి 3,39 947లక్షల మంది ఓటర్లయ్యారు. ఇందుకు తగ్గట్టుగా పోలింగ్ బూత్‌ల సంఖ్య గణనీయంగా పెంచారు. ఓటర్లను వివిధ బూత్‌లకు సర్దుబాటు చేశారు. గత ఎన్నికల సమయంలో 363 బూత్‌లు ఉండగా 28 అదనంగా ఏర్పాటు చేశారు. ఒక్క అమీన్‌పూర్‌లోనే 17 అదనంగా పెంచారు. పటాన్‌చెరు మండలంలో 3, రామచంద్రాపురంలో 8 చొప్పున ఏర్పాటు చేశారు.

ఓటరు నమోదుపై అవగాహన

నూతన ఓటర్ల నమోదు సవర్ణ ప్రక్రియ చేపట్టేందుకు అధికార యంత్రం బీఎల్‌ఓ ద్వారా ఇప్పటికే ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదుతో పాటు అవగాహన కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే. అదేవిధంగా సెప్టెంబర్ 2,3 తేదీలలో బీఎల్వోలకు వచ్చిన ఫారాలను అధికారులు పరిశీలించారు. సెప్టెంబర్ 19లోగా వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తారు. అక్టోబర్ 4న తుదిజాబితాను విడుదల చేసేందుకు ఎన్నిక సంఘం సమాయత్తం అవుతోంది. ఎలాంటి తప్పులులేని ఓటరు జాబితా రూపొందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

ఓటరు నమోదుకు సహకరించాలి



ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ ఏడాది అక్టోబర్ ఒకటో తేదీలోగా 18ఏళ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి. పట్టణ, గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఇప్పటికే ఓటరు నమోదు చేయించాం. ఓటరు నమోదుకు ప్రజలు సహకరించాలి.

– భాస్కర్, పటాన్‌చెరు తహసీల్దార్

పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: పేదలకు వరం సీఎంఆర్‌ఎఫ్ అని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని హుంక్రాన(జి) గ్రామానికి చెందిన బసిరెడ్డికి రూ.లక్ష, హైదరాబాద్ సరూర్‌నగర్‌కు చెందిన శోభకు రూ.35వేలు విలువచేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్తు కో–ఆప్షన్ సభ్యులు నవాబ్ తదితరులు పాల్గొన్నారు. తడ్కల్ కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేయించినందుకు గాను ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ కంగ్టి మండల అధ్యక్షులు గంగారాం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఎమ్మెల్యేను సన్మానించారు.

ఉపాధ్యాయుల కృషి అమోఘం

విద్యాభివృద్ధిలో ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి అమోఘమని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఖేడ్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని 69మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఎంపీపీ చాందీబాయి, జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఖేడ్ మండలం హుంక్రాన(జి) గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన వెంట మండల కోఆప్షన్ సభ్యులు నవాబ్ ఉన్నారు.



వట్‌పల్లి: మర్వెల్లిలో నీటమునిగిన పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఈఓ భాగేష్

వదలని వర్షం

జిల్లావ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చెరువులు అలుగు పారుతున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పత్తి, మొక్కజొన్న తదితర పంటపొలాల్లోకి భారీగా వరదనీరు చేరింది. పలుచోట్ల నీట మునిగిన పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించి పంటలను కాపాడుకునేందుకు రైతులకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కొండాపూర్: అలుగుపారుతున్న తొగర్‌పల్లి చెరువు



సదాశివపేట రూరల్: నాగ్సాన్‌పల్లి శివారులో నీట మునిగిన పత్తి పంట



ఝరాసంగం: చెరుకు పంటలో నిలిచిన వరద నీరు

విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలి



మాట్లాడుతున్న జన్‌వాడే సంగప్ప

నారాయణఖేడ్: బాసర ట్రిపుల్ ఐటీలో గత నెల ఆగస్టు 8న ఆత్మహత్య చేసుకున్న నారాయణఖేడ్ మండలం నాగాపూర్‌కు చెందిన విద్యార్థి బబ్లూ కుటుంబానికి న్యాయం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణఖేడ్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం బబ్లూ తండ్రి సంతోష్‌తో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రూ.10లక్షల పరిహారం, విద్యార్థి తండ్రికి ఉద్యోగం ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని చెప్పి కళాశాల యాజమాన్యం, పోలీసులు పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లేందుకు ఒత్తిడి చేసి పంపించారన్నారు. ఇచ్చిన హామీ మేరకు మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిల వద్దకు వెళితే పట్టించుకోవడంలేదని వాపోయారు. కుటుంబానికి న్యాయం చేయడంతోపాటు ఆత్మహత్యపై అనుమానాలు ఉన్నందునా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పునర్ విచారణ కోసం కోర్టులో పిటిషన్ వేస్తామన్నారు. కార్యక్రమంలో కుటుంబానికి న్యాయం జరిగేవరకూ పోరాడతామని స్పష్టం చేశారు. పార్టీ ఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, నాయకులు సాయిరాం, పట్నం మాణిక్, రాజుగౌడ్, సంజీవ్‌పాటిల్, సురేశ్‌చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

జీఓలను విడుదల చేయాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): కనీస వేతనాల జీఓలను విడుదల చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 26వ తేదీన భారతీయ జిల్లా మజ్దూర్ సంఘ్ జిల్లా మహాసభలను పురస్కరించుకొని మంగళవారం సంగారెడ్డిలోని బీఎంఎస్ కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి రామ్మోహన్, జిల్లా అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్, కార్యదర్శి నర్సింహారెడ్డి, న్యాయవాది విజయ్‌కుమార్, అంజయ్య పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



మనూరు: ప్రశంసాపత్రం అందుకుంటున్న రాఘవేందర్‌గౌడ్



రాయికోడ్: విఠల్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, అధికారులు



హత్నూర: అవార్డు అందుకుంటున్న లోకనాథం

హత్నూర (సంగారెడ్డి): మండల పరిధిలోని సాదులనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు లోకనాథం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా మంగళవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న లోకనాథం మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా జిల్లాస్థాయిలో గుర్తింపు రావడం సంతోషంగా ఉందని తెలిపారు.

ఉపాధ్యాయులకు శుభాకాంక్షల వెల్లువ

మునిపల్లి(అందోల్): మండలంలోని ఆయా పాఠశాలల నుంచి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గోపాల్, మధురిమ, సత్యవాణి, రమాదేవి, సృజనకుమారి, సుధాకర్, సయ్యద్ ఫరూక్‌అహ్మద్, మూనుస్‌లను కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందజేసినట్లు ఎంఈఓ దశరథ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయుడు విఠల్‌కు సన్మానం

రాయికోడ్(అందోల్): మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న విఠల్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం సంగారెడ్డిలో జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, పలువురు అధికారులు విఠల్‌కు ప్రశంసాపత్రం అందజేసి సన్మానించారు.

రాఘవేందర్‌గౌడ్‌కు సన్మానం

మనూరు(నారాయణఖేడ్): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో నాగల్‌గిద్ద మండలం మావినెల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు రాఘవేందర్‌గౌడ్‌ను మంగళవారం జిల్లా చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ, డీఈఓ వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు, టీపీటీఎఫ్ కార్యదర్శి శేరికారి రమేశ్, కాష్ట కౌన్సిలర్లు భాస్కర్, మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్, విద్యార్థుల తల్లిదండ్రులు రాఘవేందర్‌గౌడ్‌ను అభినందించారు.

ఎస్‌బీఐ ఆధ్వర్యంలో

వట్‌పల్లి(అందోల్): ఉపాధ్యాయ వృత్తిలో విశేషంగా సేవలను అందిస్తున్న నలుగురు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మాణయ్య, త్రినాథరావు, యాదయ్య, మహేష్‌ను జోగిపేటలోని ఎస్‌బీఐ (పోస్టాఫీసు బ్రాంచి) ఆధ్వర్యంలో మంగళవారం బ్యాంకు అధికారులు ఘనంగా సన్మానించారు. బ్యాంకు మేనేజర్ మాధురి, ఫీల్డ్ ఆఫీసర్ నరేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



మునిపల్లి: సన్మానం పొందిన ఉపాధ్యాయులు



వట్‌పల్లి: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ మాధురి, సిబ్బంది

లోక్‌అదాలత్ విజయవంతం చేయాలి

సంగారెడ్డి టౌన్: ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్న లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయమూర్తి సుదర్శన్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి సుదర్శన్ మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లో భాగంగా మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు ఎక్కువ సంఖ్యలో పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి ఇన్‌చార్జి, జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి రాధాకష్ణచౌహన్, బార్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ కష్ణ, ప్రభుత్వ తరఫు న్యాయవాది నర్సింగ్ రావు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజ దినోత్సవం

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ మొహమ్మద్ గౌస్, అధ్యాపకులు నరహరిమూర్తి, ఆయేషాబేగం, సురేందర్, రాములు, బదర్ సుల్తానా, ప్రీతీ, నాగరాజ్, వాజీద్, తన్వీర్, ప్రవీణ్, సిద్దప్ప, భవాని, జగన్‌మోహన్ పాల్గొన్నారు.

సదాశివపేటలో..

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సరస్వతి శిశుమందిర్, సత్యసాయి, శాంతినికేతన్ తదితర పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో గురుపూజ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..



జహీరాబాద్ టౌన్: టీచర్లుగా వ్యవహరించిన విద్యార్థులు

పట్టణంలోని ఆచార్య స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు టీచర్లుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. విద్యార్థులు స్వప్న, శిరీష, మీనా, సువర్ణ, సౌజన్య, స్రవంతి, సుమన, కల్పన, అశ్విని, ప్రియాంక, జవేరియా, స్పందన, ఫాతిమా, వైష్ణవి, ఆయేషా, సరిత, అమూల్య టీచర్లుగా వ్యహరించారు.

'ధరల నియంత్రణలో కేంద్రం విఫలం'

కొండాపూర్(సంగారెడ్డి): ధరల నియంత్రణలో కేంద్రం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త పిలుపులో భాగంగా సంగారెడ్డిలోని స్థానిక కొత్త బస్టాండ్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ పేదలపై అనేక భారాలు మోపుతూ పన్నులు విధిస్తున్న మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మాత్రం రాయితీలు కల్పిస్తోందని ధ్వజమెత్తారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాణిక్యం, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, నాయకులు అశోక్, కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, మణి, దత్తు, సాయిలు పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్..

జహీరాబాద్ టౌన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మహిపాల్, సలీమొద్దీన్, తిరుపతి, నరేష్, ప్రభు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి



జహీరాబాద్ టౌన్: తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

కంది(సంగారెడ్డి): నిత్యావసర ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం కంది తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింహులు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం కంది మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు శేఖర్, నర్సింలు, సుజాత, సువర్ణ, నసీమా, సాబేర్, రత్నయ్య పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను గుర్తించాలి

పటాన్‌చెరు టౌన్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు నాలుగు సీట్లు కేటాయించాలని పటాన్‌చెరు టికెట్‌పై పునరాలోచించాలని కోరుతూ ఆ సంఘం నాయకులు మంగళవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నీలం మధుకు టికెట్ కేటాయించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు.

మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం


నారాయణఖేడ్: ఆదిలాబాద్–పటాన్‌చెరు రైల్వే లైన్ మంజూరు కావడంతో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడే సంగప్ప ఆధ్వర్యంలో నారాయణఖేడ్ చౌరస్తాలో ప్రధానిమోడీ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. అనంతరం బీజేపీలో చేరిన మునిగేపల్లికి చెందిన మహేందర్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నాయకులు కాశీనాథ్, మల్లేశం, సంజు పాటిల్, మాణిక్, రామకృష్ణ, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **చెరువుకట్ట పరిశీలన**

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల గ్రామంలోని ఎర్ర చెరువు కట్ట భారీ వర్షాలతో కుంగిపోవటంతో మంగళవారం ఇరిగేషన్ శాఖ ఏఈఈ దిలీప్, ఆర్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి చెరువుకట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్ట కుంగిపోకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

◆ **వ్యక్తి అదృశ్యం**



సంగారెడ్డి అర్బన్: వ్యక్తి అదృశ్యమైన సంఘటన సంగారెడ్డి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ శ్రీధర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని బాలాజీనగర్‌కు చెందిన తస్నీరు రాజశేఖర్(35) సోమవారం ఉదయం తన భార్యతో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. దీంతో రాజశేఖర్ భార్య స్వాతి మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 08455 27633, 87126 56718 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

◆ **కాంగ్రెస్‌లో చేరిక**

సదాశివపేట(సంగారెడ్డి): సదాశివపేట మాజీ మున్సిపల్ చైర్మన్ అత్మకూర్ రామాగౌడ్, ఆయన కుమారుడు గౌతమ్‌గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూర్పు నిర్మలారెడ్డి అధ్వర్యంలో హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మంగళవారం టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

◆ **కొనసాగుతున్న సామూహిక ప్రార్థనలు**

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణ సమీపంలోని చక్కెర కర్మాగారాన్ని దళితబంధు పథకంతో మనమే నడుపుకుందామన్న ఉద్దేశంతో సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ చేపట్టిన ఆత్మీయ సమ్మేళనంలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఢిల్లీ వసంత్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

◆ **పంట పొలాల పరిశీలన**

ఝరాసంగం(జహీరాబాద్): మండల పరిధిలోని కప్పాపూర్, కప్పాడ్, తుమ్మన్‌పల్లి గ్రామాల్లో నీట మునిగిన పత్తి, సోయాబీన్ పంటలను మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు.